
# పెద్దల సబ్బాతుబడి పాఠములు

# యెహోషువ గ్రంథము

# విశ్వాస పాఠములు

## నాల్గవ త్రిమాసం-2025



**అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2025**


గ్రంథకర్త

**బర్నా మగయరోశి**

అనువాదం

**చింతా ప్రకాష్**

12వ పాఠం

డిశంబరు 13-19

# దేవుడు నమ్మదగినవాడు

## సబ్బాతు మధ్యాహ్నము

డిశంబరు 13

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : యెహోషువ 21:43-45; 2తిమోతి 2:11-13; యెహోషువ 23; ప్రకటన 14:10,19; ద్వితియో 6:5.**

**కంఠతవచనం : "యెహోవా వారి పితరులతో ప్రమాణము చేసిన వాటన్నిటి ప్రకారము అన్ని దిక్కులయందు వారికి విశ్రాంతి కలుగజేసెను. యెహోవా వారి శత్రువులనందరిని వారి చేతికప్పగించియుండెను. గనుక వారిలోనొకడును ఇశ్రాయేలీయుల యెదుట నిలువలేకపోయెను. యెహోవా ఇశ్రాయేలీయులకు సెలవిచ్చిన మాటలన్నిటిలో ఏదియు తప్పియుండలేదు. అంతయు నెరవేరెను" (యెహోషువ 21:44).**

జాన్ ఎఫ్‌కెనడి అమెరికా సంయుక్త రాష్ట్రములను ఉద్దేశించి తాను ఆ దేశ అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారము చేసిన సమయములో జనవరి 20, 1961న చేసిన ఉపన్యాసములో కేవలం 1, 366 మాటలు మాత్రమే ఉన్నవి. అయినప్పటికి ఆయన తన మాటలతో అమెరికా దేశ ప్రజల మనస్సులలో చెరగని ముద్రవేసాడు. ఆ దేశ ప్రజలకున్న ఆధిక్యతలకు బదులు దేశము యెడల వారికున్న బాధ్యతలపై దృష్టి పెట్టమని పిలుపునిచ్చెను "మన క్రియలకు నిజమైన బహుమానమునిచ్చే న్యాయమూర్తి మనకు చరిత్రలో ఉన్నందున ఒక మంచి మనస్సాక్షితో మనము ప్రేమిస్తున్న దేశమును ప్రగతి పథంలో ముందుకు తీసుకొని వెళ్ళుటకు దేవుని దీవెనలను సహాయమును అడిగి తీసుకొని నిజముగా ఈ భూమి మీద ఉన్న దేవుని పని మనము చేయువలసిన సొంత పనిగా తలంచి ముందుకు పోవలసియున్నాము".

ఇశ్రాయేలీయుల నాయకుడైన యెహోషువ, వృద్ధుడైపోవుచుండగా తన యొక్క జీవిత చివరి భాగములో ఉన్నట్లు గ్రహించినవాడై ఇశ్రాయేలు దేశ నాయకులను, ప్రజలను ఉద్దేశించి వారితో మాట్లాడాలని నిర్ణయించుకొనెను (యెహోషువ 23 & 24) యెహోషువ 23 ఎక్కువగా ఆరాధించాలనే విషయాన్ని గూర్చి తెలియపర్చాలనుకున్నాడు. యెహోషువ 24 గత కాలములో ఎంతో నమ్మకముగా దేవుడు చేసిన కార్యములను గూర్చి మరొకసారి జ్ఞప్తికి తెచ్చుకొని వాటిని సమీక్షించి ఎవరు మాత్రము ఆరాధింపబడుటకు అర్హులు యెహోషువాయే గదా! అనే విషయాన్ని వారికి యెహోషువా బోధించెను.

ఈ వారము మనము, యెహోషువ యొక్క మొదటి సందేశమును అధ్యయనము చేయబోవుచున్నాము. ఆ వర్తమానములో ఇశ్రాయేలీయుల యొక్క విజయములను ఉదాహరిస్తూ అదే సమయములో భవిష్యత్తులో ఇశ్రాయేలీయులు సాధించనైయున్న ప్రగతి

వారి దృష్టికి తీసుకొని వెళ్ళుట జరిగింది. దానిని గూర్చి కూడా మనము చదువుకొననైయున్నాము.

డిశంబరు 20, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును చదువుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **డిశంబరు 14**

## అంతయు నెరవేరెను

**యెహోషువ 21:43-44లో దేవుని గూర్చి ఎటువంటి రూపమును చిత్రీకరించెను? చారిత్రాత్మకమైన వాగ్దాన దేశమునకు సంబంధించిన మాటలే కాకుండా మన రక్షణ విషయంలో కూడ ఈ మాటలు మనకు ఏవిధంగా వర్తిస్తాయి? (2తిమోతి 2:11-13).**

ఈ పుస్తకమునకు ఈ వాక్యములోని మాటలు ఉన్నత శిఖరానికి చెందినవిగా ఉన్నవి. ఇందులో వేదాంతపరమైన భావము ఇమిడియున్నది. ఈ పుస్తకమంతటిలో ఉన్న ప్రధాన ధ్యానాంశములను ఆ మాటలు హెచ్చించుచున్నవి. యావెహ్ దేవుడు నమ్మకమైన దేవుడు ఆయన చేసిన నిబంధన వాగ్దానములను నెరవేర్చువాడునైయున్నాడు. ఈ మాటలు పుస్తకము యొక్క సారాంశమునంతటిని తెలియపర్చుచున్నవి (యెహోషువ 21:43) వారికి అనుగ్రహించబడిన వాగ్దాన భూమిని ఆయా గోత్రములకు విభజించి వారికి అప్పగించగా వారు ఆ భూభాగములలో నివాసములను ఏర్పాటు చేసుకొనిరి (యెహోషువ 13-21) అదే సమయములో యెహోషువ 21:44లో ఇశ్రాయేలీయులకు వారి శత్రువుల మీద దేవుడనుగ్రహించిన విజయములను గూర్చి ప్రస్తావించబడెను. వారు భూమిని స్వాధీనపరచుకొనిరి (యెహోషువ 1-12) ఈ విషయాలన్నియు దేవుడు నమ్మతగినవాడని నిరూపిస్తున్నవి. దేవుని వాక్యమునకు విధేయత చూపుచూ ఆయన కట్టడలను అనుసరించి జీవించుట ద్వారానే వారి శత్రువులపై విజయము కలిగినది. ఆ భూమి వారికి స్వాస్థ్యముగా వచ్చినదిగాని వారి బలము చేత కాదనే విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకొని విధేయత కలిగి జీవించుట ద్వారా పొందుకొనియున్నారని గ్రహించాలి.

దేవుడు ఆ దేశమునంతటిని వారికి అనుగ్రహించెను (యెహోషువా 21:43) వారి శత్రువులందరిని వారి చేతికి అప్పగించబడిరి (యెహోషువ 21:44). అంతయు నెరవేరెను (యెహోషువ 21:44) కొంత అనగా ఆల్ అంతయు అనే మాట ఈ మూడు వాక్యాలలో 6సార్లు ఉపయోగించెను (యెహోషువ 21:43-44) మరొకసారి గుర్తు చేసుకోవలసిన విషయమేమిటంటే ఆ వాగ్దాన భూమి ఇశ్రాయేలీయులకు యావెహ్ దేవుడు అనుగ్రహించిన వరమైయున్నది. దానిని పొందుటకు వేరే కారణము అని చెప్పుకొనుటకు ఏమియులేదు. "మీకు ఆ వాగ్దాన భూమిని అనుగ్రహిస్తానని దేవుడు ప్రమాణము చేసి చెప్పెను. భూమితో పాటు దానిని అంతకు పూర్వము ఆక్రమించుకున్న మనుష్యులను, శత్రువులను కూడా వారి చేతికి దేవుడు అప్పగించెను".

దేవుడు ఇశ్రాయేలీయుల వ్యవహారములలో కలుగజేసుకొనుట వలనను వారికి కానాను దేశమును అనుగ్రహిస్తానని వాగ్దానము చేయుటవలనను దేవుడు నమ్మదగినవాడు గనుక ఆయన వాగ్దానము ప్రకారము ఇశ్రాయేలీయులకు విజయము అనుగ్రహించెను. మన రక్షణ విషయములో కూడా ఇదే వాగ్దానము సహాయపడును. "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీవలన కలిగినది కాదు. దేవుని వరమే. అది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడవీలులేదు" (ఎఫెసీ 2:8,9).

దేవుని యొక్క విశ్వాస్యతను గూర్చి పౌలు ఈవిధముగా వ్రాస్తున్నాడు. "ఈ మాట నమ్మదగినవి. ఏదనగా – మనమాయనతో కూడ చనిపోయినవారమైతే ఆయనతో కూడా బ్రదుకుదుము. సహించినవారమైతే ఆయనతో కూడా ఏలుదుము, ఆయనను ఎరుగమంటే మనలను ఆయన ఎరుగనను. మనము నమ్మదగనివారమైనను ఆయన నమ్మదగినవాడుగా నుండును. ఆయన స్వభావమునకు విరోధముగా ఏదియు చేయలేడు" (2తిమోతి 2:11–13).

**దేవుడు నమ్మదగినవాడు గనుక ఆయన ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చువాడును, భవిష్యత్తులో నెరవేరనైయున్న ఏవాగ్దానము నెరవేరకుండా ఉండదు. ఆయన వాగ్దానములు ఆయన యెడల గొప్ప నమ్మకమును ఎట్లు కలిగించును? (1కొరింథి 10:13; 2కొరింథి 1:18–20).**

**సోమవారం** **డిశంబరు 15**

## ఆందోళన చెందుతున్నట్లు ఒక సూచన

యెహోషువ గ్రంథములోని ఈ భాగమంతయు మహిమతో కూడిన ముగింపును సూచిస్తుంది (యెహోషువా 21:43–44) ఆవిధముగా యెహోవా సెలవిచ్చినదంతయు నెరవేరుటకు వారు చూపించిన విధేయతే కారణముగా కనిపించుచున్నది. విజయము దానంతటదే వస్తుందని ఎన్నడూ తలంచకూడదు. అది ఎల్లప్పుడు దేవుని వాక్యానికి విధేయత చూపించే విషయముతో ముడిపడి ఉంటుంది. ఇశ్రాయేలీయులు వారికి పంచి పెట్టబడిన భూభాగములను స్వాధీనము చేసుకొనుటలో దేవుడు నమ్మదగినవాడు అనే విషయమునకు గురుతుగా ఉన్నది (నెహెమ్యా 9:8). అప్పటి నుండి ఇశ్రాయేలీయుల భవిష్యత్తు దేవుని యెడల వారు చూపించే విధేయతను బట్టి, వైఖరిని బట్టి ఆధారపడి యుంటుంది. ఇశ్రాయేలీయులు సంపాదించుకొన్న దానిని భద్రముగా కాపాడుకొనగలుగుదురా?

**యెహోషువ 23:1–5 చదువుడి. యెహోషువా మాట్లాడినప్పుడు తన ఉపోద్ఘాతములో వివరించిన ప్రధానమైన విషయములేమిటి?**

..........................................................................................................

వయస్సు మీరిన వృద్ధుడైన యెహోషువ దేవునిచేత అప్పగించబడిన ఒక బాధ్యతను సమర్థవంతముగా నిర్వహించవలసిన దేవుని జనాంగముతో మాట్లాడుచున్నాడు. దేవుడు వాగ్దానము చేసిన ఆ దేశమును స్వాధీనపర్చుకొనుటకు చేయవలసిన యుద్ధములను గూర్చి

యెహోవా వివరించాడు. యెహోవా దేవుడే వారి కొరకు యుద్ధము చేసెను. నిర్గమము తరువాత ఇశ్రాయేలీయులలో అపనమ్మకత్వము, అవిశ్వాసము పెరిగినందున వారు కూడా యుద్దములో పాల్గొనవలసి వచ్చెను. అయినప్పటికి ఇశ్రాయేలీయుల యొక్క సైనిక బలముతో గాని యుద్ధతంత్రమువలన గాని వారు ఆ దేశమును స్వాధీనపరచుకొనలేదు గాని కేవలము ఆ యుద్ధములలో దేవుని జోక్యము వలననే అది సాధ్యమైనది.

ఇశ్రాయేలీయులకు వారి శత్రువుల నుండి దేవుడు విశ్రాంతిని అనుగ్రహించెను. అయితే ఆ ప్రాంతములో ఉన్న కొన్ని ఇతర దేశముల వారిని ఆ దేశములనుండి వెళ్ళగొట్టవలసిన బాధ్యత వారి మీద మిగిలేయున్నది. విజయము ఏదో సాధించబడి, ఎట్టి పరిస్థితిలోను మార్పు చెందని విషయమది అనుటకు ఇశ్రాయేలీయులకు అవకాశములేదు. దేవుని నుండి వచ్చు సహాయముపై విశ్వాసముంచి నిరంతరము ఆధారపడియున్న యెడల వారు స్వాధీనము చేసుకున్న దేశాలు వారికి దక్కుతాయి.

**యెహోషువ యొక్క నాయకత్వము క్రింద ఇశ్రాయేలీయులు చేసిన యుద్ధములలో సాధించిన విజయములకు, నేటి క్రైస్తవ సమాజములో ఆధ్యాత్మిక జీవితములో పొందవలసిన విజయములకు ఉన్న పోలికలు ఏమిటి? యెహోషువ 23:10; కొలస్స 2:15; 2కొరింథి 10:3-5 మరియు ఎఫెసి 6:11-18 చదువుడి.**

ఇశ్రాయేలీయులు సాధించిన విజయములు వారికున్న శక్తికిని, వారు అనుసరించిన యుద్ధ తంత్రములకు ఆపాదించకూడదు. అదే రీతిలో పాపముపై మరియు శోధనలపై ఆధ్యాత్మికముగా విజయము యేసు యొక్క పునరుత్థానము మరియు ఆయన చేసిన బలియాగము ద్వారానే లభిస్తుంది. అయితే నేడు దేవుని ప్రజలు ఒక విజయవంతమైన జీవితమును జీవించాలనుకున్నట్లయితే పరిశుద్ధాత్మ అనుగ్రహించు ఆధ్యాత్మిక వనరుల మీద నిరంతరము ఆధారపడవలెను.

**మనముందు ఎన్నో ఆశ్చర్యకరమైన దేవుని వాగ్దానములుండగా, ఎంతో సులువుగా ఇంకను ఎందుకు పాపము చేయుచున్నాము?**

**మంగళవారం** **డిశంబరు 16**

## స్పష్టమైన సరిహద్దులు

యెహోషువ గ్రంథము ఆరంభములో (యెహోషువ 1:7,8) ఏ మాటలతో యెహోషువను ప్రోత్సహించి నాయకత్వ బాధ్యతలను అప్పగించబడెనో ఇప్పుడు యెహోషువా కూడా అవే మాటలను ఉపయోగించి, ఇశ్రాయేలు సర్వసమూహము ఎదుర్కొనబోవు సైనికపరమైన పోరాటములను ధైర్యముగా ఎదుర్కోవాలని ఇశ్రాయేలీయులనుద్దేశించి మాట్లాడెను. అది ఆధ్యాత్మిక సంబంధమైనది (టోరహ్) ధర్మశాస్త్రములో బయలుపర్చబడిన దేవుని చిత్తమునకు విధేయత చూపవలసిన బాధ్యత ఇశ్రాయేలీయులపై ఉందని గుర్తు చేయబడెను.

**ఇశ్రాయేలీయులు భవిష్యత్తులో వాగ్దాన దేశమును స్వతంత్రించుకున్న తరువాత వారికి అన్ని ప్రక్కల ఉన్న అన్యదేశాలతో ఉండవలసిన సంబంధ బాంధవ్యాలను గూర్చి ఎందుకంత కఠినముగా వారిని హెచ్చరించెను (యెహోషువా 23:6-8, 12,13).**

అన్యదేశములవారు ఇశ్రాయేలీయుల యెడల ద్వేషముతో ప్రవర్తిస్తారు అనునది అక్కడ ఉండే సమస్య కాదు గాని, వారు ఇశ్రాయేలీయులతో స్నేహమును పెంచుకొనుటలోనే ప్రమాదమున్నదని యెహోషువ గ్రహించెను. శత్రు దేశాలకున్న యుద్ధపరికరాలు ఇశ్రాయేలీయులకు సవాలుగా మారవు గాని, వారి వ్యతిరేక జీవిత విలువలు, వారి యొక్క అభిప్రాయాలు సిద్ధాంతపరమైన మత విధానాలు ఎక్కువ హానికరముగా ఉండునని ఆ విషయాలలో ఇశ్రాయేలీయులు జాగ్రత్తగా వారితో వ్యవహరించుట చాలా అవసరమని గుర్తు చేస్తున్నాడు. దీనంతటిని బట్టి చూస్తే ఇశ్రాయేలీయులకున్న ఏకైక గుర్తింపును వారు కొనసాగించవలెను.

దేవుని నామమును వ్యర్థముగా ఉచ్చరించుట, దేవుని నామమును ఒట్టుపెట్టుకొనుట, వానికి నమస్కరించుట వంటివి విగ్రహారాధనకు సంబంధించిన క్రియలు. పురాతన సమీప తూర్పు దేశాలలో ఏదైనా దేవత లేక దేవుడు పేరు ఉచ్చరించినట్లయితే ఆ దేవత యొక్క సన్నిధి మరియు శక్తి వారి మధ్య ఉన్నట్లు నమ్మేవారు. అనుదిన జీవితములోను, చేసే పనులలోను, వ్యాపారాలలోను అట్టి పరదేశాలకు చెందిన దేవతల పేర్లు వారి మాటలలో పేర్కొనినచో, వారు ఆ దేవత యొక్క అధికారాన్ని గుర్తించేటట్లు భావించేవారు. అందుచేత అవసాన కాలములో అవస్థలు ఎదురైనపుడు అట్టి విగ్రహారాధనకు చెందిన దేవతల శక్తిని ఆశ్రయించకూడదు (న్యాయాధి 2:1-3; 11-13).

వర్ణాంతర వివాహాలు ఇశ్రాయేలీయులు ఆ నాటి కనానీయులతో వివాహ సంబంధాలను ఏర్పరచుకుంటే, అది ఇశ్రాయేలీయుల ఆధ్యాత్మిక పవిత్రతకు భంగము కలిగించెను. అయితే యెహోషువా జాతి లేక భాషకు సంబంధించిన విషయాలలో విబేధములు సృష్టించాలని కాదు గాని, విగ్రహారాధకు నడిపించే ఏవిధమైన బాంధవ్యమైనా మంచిది కాదు. అది ఇశ్రాయేలీయులను ఆధ్యాత్మిక వినాశనమునకు నడిపించుననే భయము యెహోషువ వ్యక్తపర్చెను. రాజైన సొలోమోను విషయములో ఎదురైన విచారకరమైన ఆధ్యాత్మిక పరిణామములు వర్ణాంతర వివాహాలను చేసుకొనుట వలననే సంభవించినవి (1రాజులు 3:1; 1రాజులు 11:1-8). నూతన నిబంధనలో క్రైస్తవులు అవిశ్వాసులతో వివాహమాడుట బహిరంగముగా ఖండించారు. అవిశ్వాసియైన జీవిత భాగస్వామి విషయములో విడాకులు తీసుకొనుట మంచిది కాదు గాని ఆ భాగస్వామి మారుమనస్సు పొందునట్లు, విశ్వాసి మాదిరికరమైన క్రైస్తవ జీవితమును జీవించవలెను (2కొరింథి 6:14; 1కొరింథి 7:12-16).

**యెహోషువా ప్రమాదకరమైన సాంగత్యములు మంచిది కాదని హెచ్చరించిన దాని ప్రకారము క్రైస్తవులు లోకముతో సాంగత్యము చేయుట కూడా అంతే ప్రమాదకరమైనదని అర్థమవుతుంది. మన పరిసరాల చుట్టూ ఉన్న సమూహములో ఎట్టి సమతుల్యమైన సంబంధమును కనుగొనగలము?**

బుధవారం డిశంబరు 17

## యెహోవా దేవుని ఉగ్రత

**యెహోషువ (23:15,16)లోని దేవుని ఉగ్రత మరియు ప్రతీకారము తీసుకొనే శిక్షను గూర్చి ఈ వాక్యాములలోను, పరిశుద్ధ లేఖనములలో వేరే చోట ఇవ్వబడిన వివరణకు మనము ఏవిధముగా అర్ధము చెప్పగలము? సంఖ్యా 11:33; 2దినవృత్తా 36:16; ప్రకటన 14:10,19; ప్రకటన 15:1ని కూడా చూడుడి.**

ఇశ్రాయేలీయులు అరణ్యములో సంచరించినప్పుడు దేవుని ఉగ్రతకు గురయ్యారు. (సంఖ్యా 11:33; 12:9) అదేవిధంగా వాగ్దాన దేశములో కూడా ఆయన ఉగ్రతకు గురయ్యారు. (యెహోషువ 7:1) నిబంధనను మీరుట ద్వారా యావెహ్, దేవుని కోపమును రేపినచో దాని ఫలితము ఏవిధముగా ఉంటుందో మనకు బాగా తెలుసు. యెహోషువా తన వాక్పటిమతో వివరించిన విషయాలు ఒక ముగింపు దశను ఈ వాక్యాలు సూచిస్తున్నవి. కనానీయులను నాశనముచేయుదును అని వివరించుటకు వాడిన పదమునే ఇశ్రాయేలీయులను కూడ నాశనము చేయుదును అని ప్రకటించుటకు అదే పదమును వాడెను. ఇశ్రాయేలీయులను గూర్చి దేవుడు చేసిన వాగ్దానాలు ఏవిధముగానైతే పరిపూర్ణముగా నెరవేరినవో అదే రీతిగా ఇశ్రాయేలీయులు గనుక నిబంధనను మీరి దానిని తిరస్కరించిన యెడల నిబంధన మీరుట వలన కలుగుశాపములుగా పరిపూర్ణముగా నెరవేరనైయున్నవి (లేవి 26, ద్వితియో 28) కనానీయులు వారి దేశమును కోల్పోయి నాశనమైన విధానమును బట్టి చూస్తే భూమియంతటి న్యాయాధిపతిగా దేవుడు తీర్పుతీర్చబోవుచున్నాడని ఈ వాక్యాలు బయలుపరుస్తున్నవి. ఆయన పాపమునకు వ్యతిరేకముగా యుద్ధమును ప్రకటించాడు. ఆ పాపము ఎక్కడ కనిపించినా దేవుడు సహించడు. దేవుడు భూమియంతటికి న్యాయాధిపతియై యున్నాడు. దేవుని చేత ఎన్నిక చేయబడిన దేశము మీద అన్యదేశాలు యుద్ధములను ప్రకటించినపుడు వాటి మీద దేవుడు ఇచ్చిన తీర్పును బట్టి వారు సర్వ నాశనమైరి. అదే విధంగా ఇశ్రాయేలీయులు తమను తాము పరిశుద్ధ పరచుకొననియెడల వారి పరిస్థితి కూడా కనానీయులవలె దేవుని ఉగ్రతకు గురికాబడుదురు.

ఇశ్రాయులీయులు ఎన్నిక చేసుకొనే అధికారము మీద వారి భవిష్యత్తు ఆధారపడియుంటుంది. గత కాలములో ఎంతో మహిమతో కూడిన దీవెనలను అనుభవించగా అవి వారి భవిష్యత్తుకు పునాదిగా ఉండుటకు ఉపయోగపడును.

ముందుగానే పరిశీలించినట్లు దేవుడు ప్రేమైయున్నాడు అనే దానికి దేవుని ఉగ్రతను గూర్చి బైబిలు బోధించుచున్న బోధకు పొంతన ఏమీ లేదు (యోహాను 3:16; 1యోహాను 4:8) బైబిలు బోధించుచున్న దేవుని ఉగ్రతను ఆధారము చేసుకొని చూచినయెడల దేవుడు ప్రేమైయున్నాడనే బైబిలు బోధ మరింత ఎక్కువ ప్రాధాన్యతను పొందియున్నది. మొదటగా దేవుడు ప్రేమైనవాడు సహనం గలవాడు. దీర్ఘశాంతుడు క్షమించుటకు సిద్ధముగా ఉన్నవాడుగా బైబిలు చూపుతుంది. (నిర్గమ 34:6; మీకా 7:18) అయితే లోకము పాపము వల్ల పాడగుటచే

దేవుని ఉగ్రత స్వభావముగా కాక,, పరిశుద్ధత, నీతి వైఖరిని సూచిస్తుంది. ఆయన ఉగ్రత భావోద్వేగముతో గాని, కక్షపూరితమైనదిగా కాని కాదు. నూతన నిబంధన క్రీస్తు గూర్చి ఇట్లా చెపుతుంది. “క్రీస్తు మన కోసం పాపముగా చేసెను” (2కొరింథి 5:21) ఆయన మరణము ద్వారా దేవునితో సమాధానపరచబడితిమి (రోమా 5:10) ఎందరైతే క్రీస్తునందు నమ్మకముంతురో దేవుని ఉగ్రతకు గురికారు (యోహాను 3:36; ఎఫెసి 2:3; 1థెస్సలో 1:10). దేవుడు విశ్వాసమునకు న్యాయమును నెరవేర్చు న్యాయాధిపతి (కీర్తన 7:11; 50:6; 2తిమోతి 4:8).

## గురువారం డిశంబరు 18

## దేవునిని హత్తుకొని యుండు

విగ్రహారాధన చేయాలనే శోధనను దేవుని యొక్క ఉగ్రత నుండి తప్పించుకొనాలనుకున్నట్లయితే నిబంధన విషయములో చేయకూడదని వాటిని గుర్తించుకొనడము కాదు గాని యెహోవా దేవుని యెడల బుద్ధి పూర్వకముగాను, చిత్తశుద్ధితో స్థిరమైన విశ్వాసమును కలిగియుండుట ద్వారా సాధ్యమవుతుంది. యెహోవా దేవునికి అంటి పెట్టుకొనియుండుట ‘హత్తుకొనుట’ అనే క్రియా పదము (ద్వితియో 4:4 చూడుడి) వివాహ సంబంధమైన నిబంధన విషయములోను వాడబడుచున్నది. భార్యభర్తల మధ్య ఉన్న అనుబంధమును గూర్చి ఆ క్రియాపదము వివరిస్తుంది. (ఆది 2:24) నయోమి యెడల రూతు చూపించిన విశ్వాసము నమ్మకము (రూతు 1:14) గుర్తుకొస్తుంది. యెహోషువ చేసిన అధ్యయనము ప్రకారము ఇశ్రాయేలీయులు నేటికి ఒక దేశముగా ఉనికిలో ఉన్నదంటే, ఆ జనాంగము దేవుని యెడల చూపించే విశ్వాస్యతే కారణము. అయితే అదే చిత్తశుద్ధితో ఇశ్రాయేలు ఎల్లప్పుడు దేవుని యెడల తన విశ్వాస్యతను నిరూపించుకొనలేకపోయెను. ఇశ్రాయేలు చరిత్రలో న్యాయాధిపతుల గ్రంథము చాలా విచారకరమైన సంగతులను తెలియజేయుచున్నది (న్యాయాధి 2:2,7,11; న్యాయాధి 3:7,12; న్యాయా 4:1 మొదగునవి).

**ఇశ్రాయేలు వారి దేవుడైన యెహోవాను ప్రేమించబద్ధులైయున్నారని యెహోషువ ఇశ్రాయేలు ప్రజలను కోరాడు. (యెహో 23:11ని ద్వితియో 6:5 పోల్చి చూడుడి). బలవంతము చేస్తే పుట్టేది ప్రేమ కాదు. పైగా ప్రేమ ఏమైయుండదో దాని లక్షణమును కోల్పోతుంది. అయినప్పటికి, ఏ భావముతో, ప్రేమను ఆదేశించుట ద్వారా పొందవచ్చును”? అని అంటారు.**

........................................................................................................

నిబంధన దీవెనలను నిరంతరము పొందుకొని ఇశ్రాయేలీయులు ఆనందించాలనుకున్న యెడల వారు దేవునికి విధేయులై జీవించాలి. ఇదే విషయాన్ని హెబ్రీ భాషలో చాలా వివరముగా ఇవ్వబడింది. నీ సొంత ఆత్మ కొరకు చాలా జాగ్రత్తగా ఉండుట

ఇక్కడ వాడిన పదము. "అహబహ్" ప్రేమను మానవులు చూపించే అనేక రకములైన ప్రేమ, అనురాగము, వాత్సల్యము వంటి స్వభావములకు ఇది సంబంధించిన పదము. చివరికి స్నేహబంధము ఏర్పడుటకు లైంగికపరమైన అన్యోన్యత. మృదువైన తల్లి ప్రేమ మనస్సును ఆకర్షింపగల శృంగార ప్రేమ, మరియు ప్రేమతో దేవునికి విధేయత చూపుట, ఇవన్నియు మానవులు వ్యక్తపర్చే వివిద రకాలైన ప్రేమలు. బుద్ధి పూర్వకముగా దేవునిని ప్రేమించుట అనగానేమిటో అర్థము చేసుకున్నచో దానియొక్క యదార్థమైన స్వభావమును చెరిపివేయకుండా అమలుపర్చినట్లవుతుంది. (యోహాను 13:34తో పోల్చుడి) దేవునితో మనుష్యులకున్న వ్యక్తిగత బాంధవ్యము నుండి దేవుని యెడల విధేయత కలిగియుండుట అనేది పుట్టుకొస్తుంది (నేను మిమ్ములను నా యొద్దకు ఎట్లు చేర్చుకొంటినో వారు చూచిరి" (నిర్గమ 19:4; ద్వితియో 6:5; మత్తయి 22:37)తో పోల్చి చదువుడి. దేవుని యొక్క గొప్ప ప్రేమ ఆయన కృపను బట్టి ఇశ్రాయేలీయులను ఆయన చెంతకు చేర్చుకొనెను.

''దేవునిని ప్రేమించుడి'' అనే ఆజ్ఞలో కూడా అన్యోన్య పరస్పర ప్రేమ తెలియపర్చినట్లుంటుంది గాని దేవుని ప్రేమ వంటి ప్రేమ మాత్రము కాదది. ప్రతి వ్యక్తితోను సన్నిహిత వ్యక్తిగతముగా ప్రేమ బాంధవ్యము కలిగియుండాలని దేవుడు కోరుకుంటాడు. దేవుని ప్రేమ విశ్వవ్యాపితమైనది. ఆ ప్రేమను అంగీకరించేవారి యెడల ఆయన కూడా తన ప్రేమను అంగీకరించే విధంగా నడిపిస్తాడు. దానినే పరస్పర ప్రేమ అంటారు.

**యేసు తన శిష్యులకు నూతన ఆజ్ఞను ఇచ్చెను. ఏ భావముతో అది నూతన ఆజ్ఞగా పరిగణింపబడింది? అదే సమయములో అది పాత ఆజ్ఞగానే పరిగణింపబడింది? ఎందువలన? (యోహాను 13:34, 15:17; 1యోహాను 3:11; వీటిని లేవీ 19:18తో పోల్చి చూడుడి)**

**శుక్రవారం** **డిశంబరు 19**

## అదనపు అధ్యయనం

ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలులోని యెహోషువా యొక్క చివరి మాటలు, పుట 521, 522 చదువుడి.

దేవుడు తన ప్రజల మీద ఉన్న గొప్ప ప్రేమను బట్టి వారి పాపాలను ఆయన క్షమిస్తాడనే సిద్ధాంతముతో సాతాను అనేకమందిని మోసము చేస్తాడు. దేవుని వాక్యములో ఉన్న కొన్ని ఆధ్యాత్మిక విషయాలను దేవుని యొక్క నీతిపాలనలో అక్షరార్థముగా నెరవేర్చనక్కరలేదు అని సాతానుడు ప్రోత్సహిస్తాడు. అయితే దేవుడు ప్రతి విషయములోను మానవులకు నీతి విషయమైన నియమములను వాటి యొక్క నిజ స్వభావములో గైకొనవలెననెడి ఉపదేశమునిచ్చెను. ఎట్టి షరతులు లేకుండా దేవుడు పాపమును క్షమిస్తాడు అనే విధానము ఎప్పుడూ లేదు. ఉండకూడదు. అటువంటి బేషరతు క్షమాపణ ఉన్నట్లయితే,

దేవుని రాజ్యపరిపాలనకు పునాదియైన "నీతినియమములు" విడిచి పెట్టి వేసినట్లవుతుంది. అదే జరిగితే పాపములో పతనము కాని విశ్వములో దిగ్భ్రాంతి కలుగుతుంది. పతనము చెందిన మన ఈ భూలోకమునకు, పతనము చెందని మిగిలిన విశ్వమునకు తేడా ఏమి ఉంటుంది? దేవుడు చాలా నమ్మకముగా పాపము యొక్క ఫలితాలను ఎత్తి చూపించాడు. ఆయన ఇచ్చిన ఆ హెచ్చరికలు నిజము కాని యెడల ఆయన వాగ్దానములు నెరవేరతాయనే నమ్మకము ఉండదు కదా? న్యాయమును అమలు పర్చకుండా ప్రక్కకు త్రోసి వేసే దయ కనికరము నిజమైనదనిపించుకొనదు. దానికి బదులు అట్టి దయ కనికరము బలహీనతకు సాదృశ్యముగా ఉంటుంది. దేవుడు ఎన్నడు బలహీనుడు కాడు.

"దేవుడు ప్రాణదాత అనాదినుండి ఆయన చట్టములు జీవము కొరకు నియమించబడినవే. అయితే ఆక్రమములో పాపము చొచ్చుకొని వచ్చి దేవుడు స్థాపించిన నీతి నియమములతో కూడిన క్రమమును నాశనము చేసింది. అందువలన పాపము కొనసాగినంతకాలము శ్రమలు పడుట, బాధలనుభవించుట మరణించుట వంటివి ఎవరూ తప్పించుకోలేనట్టివి. అయితే మన విమోచకుడు పాపము యొక్క శాపమును మన పక్షమున ఆయన తన మీద మోసుకొని భరించెను గనుక మానవుడు పాపము వలన వచ్చు విపక్ష నుండి తప్పించుకొనే నిరీక్షణ కలిగియున్నాడు" ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు పుట 522.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. నీ జీవితములో దేవుని యొక్క విశ్వాస్యతకు ఉన్న రుజువును మరొకసారి పరిశీలించుడి. నీవు దేవుని కనపరచుదువు? అదే సమయములో నీవు నిరీక్షించిన రీతిగా దేవుని వాగ్ధానములు నీ యెడల నెరవేరనియెడల నీవు ఏవిధంగా స్పందిస్తావు?
2. దేవుని యొక్క ఉగ్రతను గురించి బైబిలు ఏమి బోధించుచున్నదో చర్చించండి. దేవుని ఉగ్రత శుభవార్తలో భాగమైయుందని నీవెట్లు సమర్దింతువు?
3. అవిశ్వాసులతో సహవాసము చేసే విషయములో ఈ వారం పాఠము ద్వారా ఏ నియయములను సేకరించగలవు? అవిశ్వాసులతో కలిసి మెలసి ఉన్నపుడు మనకున్న పరిమితుల విషయమై సమతుల్యతను ఎట్లు పాటించగలము?
4. నీ పూర్ణ హృదయముతో నీ దేవుడైన యెహోవాను అంటి పెట్టుకొనియుండకుండా మిమ్ములను ఆటంకపర్చుచున్న అడ్డంకులు ఏమిటి?

❋✶❋